

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 26, జూలై 2025 పేజీలు - 8


## నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

- పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన

- ఎన్‌డిపిఎస్ చట్టాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించి, నిందితులకు శిక్ష పడే విధంగా పని చేయాలి




**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లాలో నేరాల పై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధ వంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీసు అధికారులతో నిర్వహించిన నెల వారి నేర సమీక్షా సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలు, కేసుల పరిష్కారానికి అధికారులు

మిగతా 2లో

## అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్

విద్యార్థులకు త్వరలో హాస్టల్ వసతి సౌకర్యం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







డిండి, మేజర్‌న్యూస్ ; డిండి అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్లో చేరిన విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యాలు కల్పించబడుతాయని, అందుకు కావల్సిన భవణ నిర్మాణ స్తాలాన్ని పరిశీలించాలని రెవిన్యూ అదికారులను జిల్లా కలేక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఆమే శుక్రవారం డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ, కోత్తగా ఎర్పాటైన అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖి చేశారు. సెంటర్‌లో ఎర్పాటు చేసిన మిషనరీలను పరిశీలించారు. అడ్మిషన్ల అదితర వివరాలను ప్రిన్సిపాల్ రాదకృష్ణను అడిగి తెల్సుకున్నారు. అడ్డిషన్ల భర్తికై ప్రత్యేక చోరవ చూపాలని, అవసరమైతే ఆయా పాఠశాలలకు వెల్లి విద్యాచర్థులను మోట్‌వేట్‌చేసి అడ్మిషన్లు పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఐటిఐలో నిర్వహిస్తున్న బ్యాచ్‌ల వివరాలను అడిగి తెల్సుకున్నారు. హాస్టల్ సౌకర్యం కల్పిస్తే అడ్మీషన్లు పేరిగే ఆవకాశాలున్నాయని ప్రిన్సిపాల్ కోరడంతో స్పందించిన కలేక్టర్ అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్‌లో ప్రవేశం పోందే విద్యార్థులకు హాస్టల్ భవణ నిర్మాణానికి గాను బాలురు, బాలికలకు వేరువేరుగా వసతి గృహాలు నిర్మించేందుకు 5 ఎకరాల స్తాలాన్ని చూడాలని ఆమే రెవిన్యూ అధికారులను ఆదేశించారు. చుట్టపక్కల ఉన్న భవనాలను, స్తలాల వివరాలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం మం డల పరిషత్ కార్యాలయంలో అదికారులతో, కార్యాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అక్కడి నుండి మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ ను తనిఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రమణా రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఓమ్‌పిడిఓ వెంకన్న, ఐటిఐ ప్రిన్సిపాల్ రాదాకృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## అంతరాష్ట్ర దొంగల అరెస్టు

- ఎస్పీ శరత్ చంద్ర పవర్

- రెండు తులాల బంగారం, 20 బైకులు స్వాధీనం





హాలియా, మేజర్‌న్యూస్ : బైకులు దొంగతనాలు చేసి వాటిని బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర బైక్ దొంగలను పట్టుకొని వారి నుంచి 20 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం హాలియా పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన అంతర్రాష్ట్ర దొంగల వివరాలు తెలిపారు. హాలియా సర్కిల్లోని త్రిపురారం, హాలియా పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ దొంగతనాలు చేస్తున్న ఏడుగురు సభ్యుల నుంచి 8 కేసులలో 20 మోటార్ సైకిలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. త్రిపురారం పరిధిలో 10 మోటార్ సైకిళ్లను, హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో 10 మోటార్ సైకిళ్లను వీరి నుంచి స్వాధీనం తమ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ ఏడాది జూన్ 19న హాలియా బస్టాండ్ పరిధిలో ఒక వ్యక్తి బైక్ను పార్క్ చేసి వెళ్లగా అదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆ బైకును దొంగిలించినట్లు చెప్పారు. బైకు పోగొట్టుకున్న ఆ వ్యక్తి హాలియా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో జులై 24న అలీనగర్ వద్ద అనుమానాస్పదంగా వాహన పాత్రలు లేకుండా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా బైకు దొంగతనంతో పాటు అతను మరో ఆరు బైకులు దొంగిలించినట్లు వెల్లడించారని తెలిపారు. వీరి ముఠాలో మొత్తం ఏడుగురు సభ్యులు ఉన్నారని వీరిలో కొందరు ఎర్రగొండపాలెం ప్రాంతంలో ఒంటరి మహిళ లను లక్ష్యంగా చేసుకొని ఒక మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడు లాకెళ్లినట్లు చెప్పారు. వీరందరిని నగర్ చెక్ పోఊ వద్ద వాహన తనిఖీలో భాగంగా అనుమానాస్పదంగా తిరుగుతున్న వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా పైన తెలిపిన నేరాలను ఒప్పుకోవడంతో వారిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఎస్పీ శరత్చంద్ర పవర్ తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, హాలియా సీఐ సతీష్ రెడ్డి, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్, నరేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానాలో అన్ని విభాగాల్లో మెరుగైన సేవలు అందించాలి

రోగులపట్ల మర్యాదగా వ్యవహరించాలి

అన్ని విభాగాలు పరిశుభ్రంగా ఉండాలి : కలెక్టర్




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రతిశాఖ అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ఆసుపత్రి లోని వివిధ శాఖలకు చెందిన హెచ్ఓడిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దావఖానాకు వచ్చే పేషంట్ల విషయంలో హౌస్ కీపింగ్ సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోబడుతాయని కలెక్టర్ హెచ్చరించారు. నర్సింగ్ సూపర్డెంట్, హౌస్ కీపింగ్ సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఆసుపత్రిలో ఓపి రిజిస్ట్రేషన్ పిహెచ్ఐఎంఎస్ నందు నమోదు చేయాలని తెలిపారు. ఆసుపత్రి హెచ్ఓడిలు ఓపిలను జాగ్రత్తగా గమనించాలన్నారు. వైద్య సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని తెలిపారు.

మిగతా 2లో

# బిఆర్ఎస్ నుండి పలువురు కాంగ్రెస్‌లో చేరిక



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోనేటి ఎల్లయ్య ఆధ్వర్యంలో సుమారు 50 మంది శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కనక దుర్గమ్మ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, బెల్లి సత్తయ్య, ఎద్దుల పురి కృష్ణ, ఎస్ కే ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ



కనగల్, మేజర్‌న్యూస్ : మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. శుక్రవారం కావడంతో భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, కుంకుమార్చనలు, వడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఆలయం ముందున్న పరుశరాముల విగ్రహాల వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. పుట్ట వద్ద పూలు పండ్లు సమర్పించి భగవంతుని వేడుకున్నారు. ఆలయం ముందున్న వేప చెట్టుకు ముడుపులు కట్టి కోరిన కోరికలు బంగారం కావాలని వేడుకున్నారు. మరి కొంతమంది భక్తులు బోనాలతో ఊరేగింపుగా వచ్చి ఆలయ ప్రదక్షిణలు చేపట్టి అమ్మవారికి ఇష్టమైన బోనమును నైవేద్యంగా సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. ఇదిలా ఉంటే వాహనదారులు ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. భక్తులకు రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్చకులు శ్రావణ్ కుమార్ చార్యులు, మహేష్ చార్యులు, దామోదర్ చార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### భూ భారతిలో వచ్చిన దరఖాస్తుల పై

# విచారణ పారదర్శకంగా నిర్వహించాలి

### ఆర్డీవో వేణుమాధవరావు



నూతనకల్, మేజర్ న్యూస్ : భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులపై విచారణ పారదర్శకంగా నిర్వహించాలనీ, నిర్ణయించిన గడువు లోగా పనులను పూర్తి చేయాలని ఆర్డీవో వేణుమాధవరావు మండలాధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తుల విచారణ పూర్తి అయిన వెంటనే భూ భారతి పోర్టల్ ఆన్లైన్లో నమోదు చేయ వలనని ఆదేశించారు. కార్యాలయ సిబ్బందితో మాట్లాడి సకాలంలో దరఖాస్తుల నుండి రెవిన్యూ రికార్డులతో విచారణ సరిగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, డిటి వంశీరాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్‌కి ఆహ్వాన పత్రిక



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం చేపూరు గ్రామంలో తలపెట్టిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ తేదీ 04-08-2025 సోమవారం సా " 3:15 గం: నిలకు మహోత్సవానికి రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విగ్రహాల కమిటీ చైర్మన్ మారపాక నరేందర్ మాదిగ, చేపూర్ మాజీ సర్పంచ్ కట్టెబోయిన విజయ్, కొత్తలాపురం మాజీ సర్పంచ్ రావులపాటి భాస్కర్, తానదార పెల్లి మాజీ సర్పంచి శ్రీనివాసరెడ్డి, తదితరులు కమిటీ సభ్యులు, కొమ్ము సుదర్శన్ కొమ్ము హరికుమార్, సంకటి మహేష్, ఎలక్ట్రిసిటీ ఉద్యోగ సంఘాల డివిజన్ ప్రధాన కార్యదర్శి అన్వేష్ జేఎల్ఎం గౌరవ సలహాదారుడు కొండమిది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనుల బిల్లులు చెల్లించాలని వినతి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా విద్యుత్ పనులు, టాయిలెట్లు, మంచి నీటి నల్లాల పనులు చేశామని కానీ యాడాది గడిచినా ప్రభుత్వం బిల్లులు చెల్లించట్లేదని కాంట్రాక్టర్లు ఆవేదన చెందుతున్నారు. ఇదే విషయమై శుక్రవారం ఇంచార్జి ఎంపిడివో జి.శ్రీనివాస్ రెడ్డికి అయితగోని కృష్ణ గౌడ్ వినతిపత్రం అందించారు. బిల్లులు త్వరగా వచ్చే విదంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వినతిపత్రంలో ఎంపిడివోని కోరడం జరిగింది.

# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

*(మొదటిపేజీ తరువాయి)*

చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను జిల్లా ఎస్పీ అదికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసిటీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉంటూ, సమర్థ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పంతో పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ సీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. జిల్లాలో దొంగతనాలు నివారణకు రాత్రి, పగలు పెట్రోలింగ్ నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రౌడీ షీట్స్, సస్పెక్ట్స్, పాత నేరస్థుల పై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్‌ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు అక్రమ గంజాయి, జూదం,పీడీఎస్ బియ్యం, అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డీఎస్పీలు నర్సింగరావు, శివ నాయుడు ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కేసులలో చట్ట ప్రకారం నిందితులను సెర్చ్ చేసే విధానం, స్వాధీన పరుచుకున్న గంజాయిని సీజ్ చేయు సమయంలో సంబంధిత అధికారులు, పంచుల సమక్షంలో చేయవలసిన విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దర్యాప్తు అనంతరం చట్ట ప్రకారం నిందితులకు కోర్టులో శిక్ష ఎలా పడాలఅనే తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పి కె.శివ రాంరెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, డిసిఆర్బి, డిఎస్పీ రవి, సీఐలు, యస్.ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాలో అన్ని విభాగాల్లో మెరుగైన సేవలు అందించాలి

*(మొదటిపేజీ తరువాయి)*

ఓటి షెడ్యూల్ ప్రకారం అన్ని శస్త్రచికిత్సలు, ఎంసిహెచ్ నందు డెలవరీలు ఎక్కువ జరిగేలా చూడాలని ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగే విధంగా వ్యవహరించాలన్నారు. టిబి రోగులు కూడా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి మెరుగైన సేవలు, మెడికల్ ఆఫీసర్ స్టోర్స్ విభాగం నందు మందుల స్టాక్ వివరాలు, ఆసుపత్రిలోని ఔషధ కమిటి అత్యవసర ఔషదాలు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పేద ప్రజలకు ఎక్కువగా డబ్బులు వైద్యం, విద్యకు ఖర్చు అవుతున్నాయని, ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించి వారిని ఆదుకోవాలని తెలిపారు. పిహెచ్‌సి, జిజిహెచ్‌లకు రక్త పరీక్షల రిపోర్టులు ఆలస్యం కాకుండా విడుదల చేయాలని తెలిపారు. సిటి స్కాన్, ఎక్స్‌రే విభాగం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. సదరన్ నిర్వహణ జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్లడ్ బ్యాంక్ నందు అవసరమైన బ్లడ్ గ్రూపులు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని సీసీ కెమెరాలు అన్ని నిర్వహణలో ఉండేటట్లుగా చూడాలన్నారు. వారంలో మూడుసార్లు శాఖల హెచ్‌ఓడిలు సమావేశమై సమస్యలు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జయలత, డాక్టర్ శ్రీకాంత్, అన్ని విభాగాలకు చెందిన హెచ్‌ఓడిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

తిరుమలగిరి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇటివలే ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలతో కుదుర్చుకున్న ఒప్పందాల అమలుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమలగిరి పెన్షనర్స్ భవన్‌లో నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సూర్యాపేట జిల్లా శాఖ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 1972 సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షనర్స్ రూల్స్ సవరణ చట్టం పెన్షనర్లకు ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నగదు రహిత వైద్యం అందించాలని పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలని పిఆర్సీ నివేదిక తెప్పించి 2023 జూలై నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వమైనా పెన్షనర్లను ఇబ్బంది పెట్టడం సరైన పద్దతి కాదని వారు తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి వెంటనే రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు దేవదానం, కోశాధికారి హమీద్ ఖాన్, జిల్లా బాధ్యులు మందడి పద్మారెడ్డి, సారంగుల నర్సయ్య, తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షులు సుదర్శన్‌రావు, కార్యదర్శి బన్వరి నర్సయ్య, కోశాధికారి పందిరి సత్యనారాయణ, వివిధ యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ మద్యం కేసులో నిందితుల రిమాండ్‌కు తరలింపు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : త్వరలో జరగునున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భారీగా నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్న ముఠాను గుట్టురట్టు చేసి 16 మంది నిందితులకు గాను 13 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు హుజూర్‌నగర్ ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ అధికారులు శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు తెలిపారు. మేళ్లచెర్వు మండలం రామాపురం శివారులో రైస్‌మిల్లుకు సంబంధించిన గోడౌన్‌లో గత రెండు నెలల నుండి నకిలీ మద్యాన్ని తయారు చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో బెల్ట్‌షాపులకు భారీగా తరలిస్తున్న ముఠాను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ ముఠా దాదాపుగా రెండు కోట్ల రూపాయల విలువైనటువంటి నకలీ మద్యాన్ని తయారు చేసినట్లు అధికారులు అంచనాకు వచ్చారు. గతంలో ఇలాగే నకిలీ మద్యాన్ని తయారు చేసి ఆంధ్రలో పలు ప్రాంతాలకు తరలించి డబ్బులు దండుకుంటున్న నిందితులు రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలనే దురుద్దేశంతో భారీగా నకిలీ మద్యాన్ని తయారు చేసేందుకు ఏర్పాటు చేసుకున్నారని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించిన మేళ్లచెర్వు మండలం రామాపురంలో గ్రామశివారులోని గోడౌన్‌లో నకిలీ మద్యాన్ని తయారు చేసి రెక్టిఫైడ్ స్పిరిట్, ఖాళీ క్వార్టర్ సీసాలు, లేబుల్స్, మూతలు భారీగా సమకూర్చుకున్నట్లు ఎక్సైజ్‌శాఖకు వచ్చిన సమాచారం మేరకు హుజూర్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో నకిలీ మద్యం పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాల్లో అన్ని వైన్‌షాపులతో పాటు సమాచారం అందించిన పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి సుమారు 870 లీటర్ల స్పిరిట్, 100 కాటన్‌ల నకిలీ మద్యం, ఒక స్కూటీ,కారు, ఒక టాక్టర్‌ను పట్టుకుని సీజ్‌చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల గాలింపు చేపట్టినట్లు త్వరలోనే వారిని పట్టుకుంటామని వెల్లడించారు. కాగా కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి, ఎక్సైజ్ ఎస్‌ఐలు జగన్ మోహన్‌రెడ్డి, వెన్నెల, డిటిఎఫ్ సిఐ స్టీవెన్సన్, రామకృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది రుక్మరెడ్డి, ధనుంజయ్, నరేష్, నాగరాజు, రవి,మధు, నాగయ్య, గోపిరెడ్డి, బాలు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్



మోటకొండూర్, మేజర్‌న్యూస్ : మోటకొండూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. హాజరు రిజిష్టర్, ఔట్‌పేషంట్ రిజిష్టర్, ఇన్‌పేషెంట్ రిజిష్టర్, ల్యాబ్ రిజిష్టర్, ఫార్మసీ రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. డయేరియా, డెంగ్యూ లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సమయపాలన పాటించాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది, ఇతర అధికారుల సహకారంతో డ్రైడే ఫ్రైడే నిర్వహించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ విజయ్, సూపర్‌వైజర్ సుగుణ, స్టాఫ్ నర్స్ కవిత, ల్యాబ్ టెక్నిషియన్ సురేష్, సందీప్, అంజయ్య, జయమ్మ ఉన్నారు.

# టీబీని తగ్గించే బాధ్యత మాది



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : టీబీ వ్యాధి సోకినట్లయితే తగ్గించే బాధ్యత మాది అని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం స్థానిక అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్, బస్తీ దవఖానాను ఆయన సందర్శించి బస్తీదవాఖాన పరిధిలో చికిత్స పొందుతున్న వారి వివరాలు అడిగి తెలుసు కున్నారు.అనంతరం దత్తత తీసుకున్న రోగులకు న్యూట్రిషన్ కిట్లను అందచేశారు.టిబీ ఒకరి నుండి మరొకరికి సోకకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సాగర్‌లో అర్బన్‌సెంటర్, బస్తీ దవాఖానాలను సందర్శించినట్లు తెలిపారు. టీబీ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వీరికి తెమడ పరీక్ష ద్వారా, ఎక్స్‌రే ద్వారా గానీ పరీక్షలు నిర్వహించి పాజిటివ్ ఉన్నట్లయితే వెంటనే చికిత్సను అందచేస్తామన్నారు. టీబీ సోకిన వారికి పూర్తిగా ఉచిత పరీక్షలు,చికిత్స అందచేస్తున్నామ్నారు.ఎన్జీవోల సహకారంతో పోషక విలువలు పెంచే విధంగా న్యూట్రిషన్ కిట్స్‌ను కూడా అందచేస్తూ దానితో పాటు పోషణ యోజన కింద నెలకు రూ. 1000ల చొప్పున అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. టీబీ రహిత నల్లగొండ జిల్లాగా తీర్చిద్దిడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది గంగాబాయి, ఝాన్సీ, లింగయ్య, తిరుమలచారి, బాలరాజు పాల్గొన్నారు.

# దివిస్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పొద్దుటూరు నాతాళ్లగూడెం గ్రామంలో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో 9 లక్షల 75 వేల రూపాయల వ్యయంతో వాటర్ ప్లాంట్లను శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దివీస్ చేస్తున్న సేవలు అభినందనీయమని అంతేకాకుండా భువనగిరి నియోజకవర్గంలో దివిస్ సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. భువనగిరి నియోజకవర్గ ప్రజలకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం చాలా సంతోషమని ప్రజలు ఈ వాటర్ ప్లాంట్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో కూడా దివిస్ సంస్థ భువనగిరి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూత్రి రమేష్ రాజ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శులు, దివిస్ లెజెండ్ ఆఫీసర్ బి.కిషోర్ కుమార్, దివిస్ ప్రతినిధి బి.గోపి, టెక్నీషియన్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకి అవగాహన కల్పించాలి

**- పదవ తరగతి భవిష్యత్‌కి మొదటి మెట్టు** **- విద్యార్థులు తెలుగు భాషలో పట్టు సాధించాలి**

**- జిల్లాలో యూరియా కొరత లేదు** **- తేజస్ నంద్ లాల్ పవార్**

మునగాల, మేజర్‌న్యూస్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని పిహెచ్‌సిని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆస్పత్రిలో వైద్య సేవలు తీసుకుంటున్న నేపాలు నుండి వలస వచ్చిన భవాని దేవి, మునగాల వాసి వెంకట్రాములు తో మాట్లాడి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.టి హబ్, ఫార్మసి స్టోర్, లేబర్ రూమ్ పరిశీలించారు. ఎ యన్ ఎం,ఆశ కార్యకర్తలు సీజనల్ వ్యాధులపై అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసూతి సేవలు పెంచేలా వైద్యాధికారులు కృషి చేయాలని అన్నారు.డెంగ్యూ సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్యం పనులు చేస్తూ పరిశుభ్రత పాటించాలని డెంగ్యూ వ్యాధి గుర్తిస్తే వారి ఆవాసం నుండి 100 మీటర్ల పరిధిలో శానిటేషన్ చేపించటం జరుగుతుందని తెలిపారు.వనమహోత్సవం లో భాగంగా మునగ మొక్కని నాటి సర్వ రోగ నివారణి మునగ చెట్టు అని మునగ యొక్క లాభాలు తెలిసేలా ఆ చెట్టు వద్ద బోర్డు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఐరన్ లోపం ఉన్న మహిళలకి మునగ చాలా ఉపయోగం అని తెలిపారు. పదవతరగతి ఫలితాలు భవిష్యత్ ని నిర్ణయించే మొదటి అడుగు అని బోర్డు పరీక్షలు అంటే భయపడకుండా బాగా చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.శుక్రవారం మునగాల మండల కేంద్రం లోని జడ్పీ హెచ్ ఎస్ పదవ తరగతి లో జరుగుతున్న తెలుగు సబ్జెక్ట్ ని విద్యార్థులచే చదివిపించారు అలాగే తెలుగు పదాలు చెప్పి విద్యార్థులతో రాపించారు.మాతృ భాష అయిన తెలుగు భాషపై విద్యార్థులు పట్టు సాధించాలని అలాగే బేసిక్ మ్యాథ్స్ కుడా చేసేలా విద్యార్థులను తయారు చేయాలని ఉపాధ్యాయులకి తెలిపారు. పదవ తరగతిలోనే ఇంటర్ ఎంపీసి చదవాల, బై పి సి చదవాలా, ఇంకా ఏమైనా చదవాలా అని నిర్ణయించుకొని దానికి అనుగుణంగా ఇప్పటినుండే చదవాలని తెలిపారు.విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ బాగా ప్రాక్టీస్ చేయాలని బాగా ప్రాక్టిస్తే చేస్తే పర్ఫెక్ట్‌గా సబ్జెక్టు పై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థులకి ప్రాక్టీస్ చేసేందుకు నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటినారు. భూ భారతి ఆర్జీలను జిల్లా కలెక్టర్ మునగాల తహసీల్దార్ కార్యాలయంలో పరిశీలించి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్జీలు పరిష్కరణ కొరకు



గ్రామాల వారీగా క్షేత్ర స్థాయిలో పరిశీలించెందుకు రెండు బృందాలు ఏర్పాటు చేసి వేగవంతంగా పరిష్కరించాలని అంతకుముందు ఆర్జిల వారీగా రికార్డులు జతపర్చాలని తెలిపారు.విద్య సంవత్సరం ప్రారంభం అయినందున సర్టిపికెట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని తెలిపారు.రెసిడెన్సీ సర్టిపికెట్ కొరకు ధరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన నేలమర్రి వాసి విద్యార్థి రాహుల్ కి నోట్ బుక్ ఇచ్చారు. జిల్లాలో యూరియా, డిఎపి కొరత లేదని సరిపోను నిల్వలు ఉన్నాయని, ఈ వారంలోపు ఇంకా దిగుమతి అవుతుందని యూరియా ఎం ఆర్ పి ధర కే కొనుగోలు చేయాలని రైతులకి సూచించారు. వ్యవసాయ అధికారులు నానో యూరియా పట్ల రైతులకి అవగాహన కల్పిస్తే సాగు ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ అన్నారు.మునగాల మండలంలో 5700 ఎకరాలు లో ప్రత్తి, 760 ఎకరాలులో వరి సాగు చేసారని ఇప్పటికే మొదటి విడత కింద అందరికి యూరియా పంపిణి చేశామని ఇంకా మండలంలో 5200 యూరియా సంచులు ఉన్నాయని ఈ స్టాక్ ఇంకా 20 రోజులకి సరిపోతుందని ఇంకో నాలుగు ఐదు రోజులలో మార్క్ఫెడ్ నుండి లోడ్లు వస్తాయని మండల వ్యవసాయ అధికారి కలెక్టర్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ రామకృష్ణ రెడ్డి, ఎంపిడిఓ రమేష్ దీన్‌దయాల్, మెడికల్ అధికారి రవీందర్, వ్యవసాయ అధికారి రాజు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఆర్ ఐలు రామారావు, మంజుల, ఉపాధ్యాయులు విద్యా భవాని, అధికారులు,ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే

# ప్రభుత్వ ఉద్యోగంనుండి తొలగిస్తాం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





డిండి,మేజర్‌న్యూస్; ఇందిరమ్మ ఇండ్ల కెటాయింపులో ఎవరైన అనర్హులను ఎంపికచేసినచో వారిని ప్రభుత్వ ఉద్యోగం నుండి తోలగిస్తామని జిల్లా కలేక్టర్ ఈలా త్రిపాటి ప్రభుత్వ ఉద్యోగులను హెచ్చరించారు. ఆమే శుక్ర వారం డిండి మండలంలో ఆకస్మిక తినిఖిలో భాగంగా ఎమ్‌పిడిఓ కార్యాల యంలో అదికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు, ఆయా గ్రామ పంచాయితీల వారిగా నిర్వహించిన సమిక్ష సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల జబాతాలో ఎక్కడ తప్పిదాలు జర్గవద్దని ఎక్కడైన జర్గినచో అందుకు బాద్యులైన వారిని అవసరమైతే ఉద్యోగం నుండి తోలగిస్తామని అన్నారు. అందు వల్లా గ్రామాల వారిగా కార్యదర్శులు సీరియస్ తీసుకోవాలని సూచించారు. ఎల్3 నుండి ఎల్1 వరకు వచ్చిన మంజూరైన ఇండ్లను తక్షనమే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. డిండి మండల పరదిలో ఎల్3 జబితా పై మరోసారి క్షేత్రస్తాయిలో పరిశీలించి కొత్త జబితాను రూపోందించి సమర్పించాలని ఆదేశించారు. ఎక్కడైన ఇల్లు మంజూరైకట్టుకునేందుకు ఆర్దిక స్తోమత లేని మహిళలకు స్వయం సహాయక మహిళ సంఘాల నుండి ఋణం ఇచ్చేవిదంగా చర్యలు తీసుకొవాలని గృహ నిర్మాణశాఖ పిడి రాజ్‌కుమార్‌ను ఆదేశించారు. జిల్లా వ్యాపితంగా వారి జబితాను తయారు చేయాలని అన్నారు. ఇల్లు మంజూరైన నిర్మించుకునేందుకు ఇష్టం లేని వారిని నుండి స్పష్టంగా దృవికరణ తీసుకొవాలని చేప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రమణా రెడ్డి,గృహనిర్మాణ శాఖ పిడి రాజ్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి డిటిడబ్ల్యు చత్రునాయక్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎమ్‌పిడిఓ వెంకన్న, తదితరులున్నారు.

### ప్రతి భాజపా కార్యకర్త స్థానిక సంస్థల

# ఎన్నికలలో పోటిచేసి విజయం సాధించాలి

### – జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి భ్రాజపా కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికలలో పోటిచేసి విజయం సాధించాలని జిల్లా భాజపా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రాయల్ వివాహ వేడుకల మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల కమిటి అధ్యక్షులు కైరంకొండ అశోక్ అధ్యక్షతన నిర్వహిచారు. ఈ కార్యశాలకు జిల్లా భాజపా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో మేజారిటి ఎంపిటిసి ,జడ్పిటిసి లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నరు. కాంగ్రెస్ పార్టి ఆరు గ్యారంటిల అమలులో వైఫల్యాలు హామిలు అమలు చేయక పోవడం పై ఇంటింటి ప్రచారం చేయాలని పార్టి నేతలకు సూచించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలన్నారు. కెంద్రంలోని మోది ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామలలో పథకాలతో సాకారమైందని ప్రజలకు తెలిజేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిభ్రాజపా కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికలలో పోటిచేసి విజయం సాధించాలని మండలంలో కాషాయ జెండా ఎగర వేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్, దూడల భిక్షం, రమణగొని శంకర్, మండల ప్రధాన కార్యదర్శులు శేఖర్, అశొక్ రెడ్డి, పోలోజు శ్రీదర్ బాబు, గుజ్జుల సురెందర్ రెడ్డి, బి.జంగయ్య, యం భూపాల్, యు యాదయ్య, ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ సత్తయ్య, పి వంశి,డి భాస్కర్, కె క్రిష్ణ, యు బుచ్చయ్య, సంపత్, శ్రీను, పాండు, సత్యం, గౌతమ్, శ్రీశైలం, బీరప్ప తదితరులు పాల్గోన్నారు.

# బిజెపి ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేయాలి

### స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామస్థాయి నుండి బిజెపి ఎగరవేయాలి

చండూర్, మేజర్‌న్యూస్ : రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి కలిసికట్టుగా పనిచేయాలనిపిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు, చండూరు మండల ఎన్నికల ప్రభారి పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగరవేయడానికి నాయకులు సిద్ధం కావాలని, అన్ని స్థానాలలో పోటీ చేసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, ప్రజలు బిజెపి ని ప్రత్యామ్నాయంగా చూస్తున్నారని, గ్రామాలలో కేంద్రం నుండి వస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. అర్హులకు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రావడం లేదని, మహిళలకు వృద్ధులకు కాంగ్రెస్ చేసిన మోసాలను తెలియజేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు పాల్వాయి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, బొబ్బల మురళీ మనోహర్ రెడ్డి, కొండారెడ్డి వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, నకిరెకంటి లింగస్వామి గౌడ్, భూతరాజు శ్రీహరి, పిన్నింటి నరేందర్ రెడ్డి, కళ్ళెం సురేందర్ రెడ్డి, అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, మాదగోని నాగార్జున, మాదగోని వెంకన్న, వరికుప్పల గిరి, ఏనుగు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పద్మనబోయిన శ్రీను, ఆవుల అశోక్, సోమ శంకర్, భూతరాజు స్వామి, దాసరి శంకర్, ఇరిగి శివ, బరిగల లింగస్వామి, జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, గుండెల యాదగిరి, మర్ల రమేష్, పోలె సురేష్, పల్లపు స్వామి, శిలువేరు శంకరయ్య, నలపరాజు సత్తయ్య, కొండమీది లవకుమార్, శ్రీపాల్ రెడ్డి, బండమీది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 27న జరిగే గ్రామ పరిపాలన అధికారుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ఈనెల 27న నిర్వహించనున్న గ్రామ పాలనాధికారుల పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె పరీక్షకు హాజరయ్యా అభ్యర్థులకు ముఖ్యమైన సూచనలు జారీ చేశారు. అభ్యర్థులు ఈ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈనెల 27ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష కొనసాగుతుందని చెప్పారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా హాలులోకి అనుమతించబడదని, పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు హాలులోకి అనుమతిస్తారని తెలిపారు. అభ్యర్థులు రెండు 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. హాల్‌టికెట్‌పై ఒక ఫోటో అతికించాలి, అదనంగా, నామినల్ రోల్స్ కోసం ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరమని, ఫోటో లేని హాల్‌టికెట్‌ను తిరస్కరించ బడతాయన్నారు. హాల్‌టికెట్ జారీ చేయడం అనేది అభ్యర్థిత్వాన్ని తాత్కాలికంగా మాత్రమే అనుమతించినట్లు, తుది పరిశీలన తర్వాతే అర్హత నిర్ధారణ జరుగుతుందని గుర్తించాలన్నారు. నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్‌టికెట్‌ను భద్రపరచూసుకోవాలన్నారు. పరీక్ష తేదీకి ఒకరోజు ముందుగా అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, స్థలాన్ని తెలుసుకొని తదనుగుణంగా ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రయాణ ఖర్చులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇవ్వబడవనిఅన్నారు. అభ్యర్థులు నలుపు లేదా నీలం బాల్ పాయింట్ పెన్‌లు, ఇంక్/జెల్ పెన్‌లు అనుమతించబడవు, అభ్యర్థులు హాల్‌టికెట్, ఏదైనా ప్రభుత్వ ఐడి కార్డు(ఆధార్ కార్డ్) మాత్రమే తీసుకురావాలని కోరారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు,వాచ్ కాలిక్యులేటర్లు, లాగ్ టేబుళ్లు, వాలెట్లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్లు వంటివి తీసుకురావద్దని, మహిళలు జోలాలు/పర్సులు తీసుకురాకూడదు.వీటిని భద్రపరచే సౌకర్యం లేదన్నారు. పరీక్ష మొత్తం 100 మార్కులకు ఉంటుందని, ఇందులో ఐదు ప్రశ్నలు, ప్రతి ప్రశ్నకు 20 మార్కులు ఉంటాయి. సమాధానాలు ప్రశ్న అడిగిన భాషలోనే ఇంగ్లీష్/తెలుగు రాయాలి.పరీక్ష ముగిసే వరకు హాల్‌ను వీడరాదు.హాల్‌టికెట్‌పై సంతకం పరిశీలకుడి సమక్షంలో చేయాలి. సమాధాన పుస్తకంపై అనవసరమైన విషయాలు, గుర్తులు, ప్రార్థనలు, మత చిహ్నాలు వ్రాయరాదు. ఇది మాల్‌ప్రాక్టీస్‌గా పరిగణించబడుతుంది. పరీక్ష అనంతరం సమాధాన పుస్తకాన్ని పరిశీలకునికి తప్పనిసరిగా అప్పగించాలి. అప్పగించకుండా వెళ్లిపోతే అభ్యర్థిత్వం రద్దయ్యే అవకాశం ఉంది.ఇతరులతో సంభాషణ, వస్తువుల మార్పిడి, అవాంఛిత ప్రవర్తన పూర్తిగా నిషేధించబడ్డాయి. గుర్తింపు మోసం, అవినీతిని అంగీకరించరు. అటువంటి అభ్యర్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తు పరీక్షలపై నిషేధం విధించవచ్చు.సమాధాన పుస్తకంపై ముద్రించిన వ్యక్తిగత వివరాలను అభ్యర్థులు జాగ్రత్తగా పరిశీలించాలి. అభ్యర్థులు సూచనలను ఖచ్చితంగా పాటించి,పరీక్షను సజావుగా నిర్వహించడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఇక్కత్ ప్రింటింగ్‌ను అరికట్టేందుకు కృషి చేస్తాం

### టెక్స్ టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, హ్యాండ్లూమ్ కమిషనర్ శైలజ రామయ్యర్



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : ఇక్కత్ ప్రింటింగ్‌ను అరికట్టేందుకు కృషి చేస్తామని టెక్స్ టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ, హ్యాండ్లూమ్ కమిషనర్ శైలజ రామయ్యర్ అన్నారు. శుక్రవారం పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తి దారుల సంఘం వారు హైదరాబాద్ చేనేత భవనంలో టెక్స్ టైల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హ్యాండ్లూమ్ కమిషనర్ శైలజ రామయ్యర్‌ని అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్ ఆధ్వర్యంలో కలిశారు. భూదాన్ పోచంపల్లి పరిసర పోచంపల్లి ఇక్కత్ అభివృద్ధి కొరకు పలు కీలకమైన అంశాలపై చర్చించారు. పోచంపల్లి చేనేత పరిశ్రమ అభివృద్ధి కొరకు ఈ ప్రాంతానికి ఒక చేనేత మెగా క్లస్టర్‌ని మంజూరు చేయించి ఈ పోచంపల్లి ఇక్కత్ వ్యవస్థ మొత్తాన్ని అభివృద్ధి చేయుట కొరకు కృషి చేయాల్సిందిగా, అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ ప్రింటింగ్ అవుతుందో ఎన్ఫోర్స్మెంట్ ఆక్ట్‌ని బలోపేతం చేసి ఎన్ఫోర్స్మెంటుకు పూర్తి అధికారాలు ఫండ్స్ చేకూర్చి ఇక్కత్ ప్రింటింగ్‌ని అరికట్టుటకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆమె స్పందిస్తూ వీలైనంత తొందరలో పోచంపల్లికి మెగా క్లస్టర్ మంజూరు చేయిస్తానని ,అదేవిధంగా ఇక్కత్ ప్రింటింగ్‌ని అరికట్టుట కొరకై రాష్ట్ర ప్రభుత్వం తరఫున తమ వంతు కృషి చేస్తూనే కేంద్ర ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రింటింగ్ వ్యవస్థను అరికట్టకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు,కార్యదర్శి ముస్కురి నరసింహ, ఉపాధ్యక్షులు ఈపూరు ముత్యాలు, కుడికాల రామనరసింహ, కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్, సహాయ కార్యదర్శి గంజి బాలరాజు, కొండగట్ల శంకరయ్య, సీత కృష్ణ, వేముల నరేష్, కడవేరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోరంను వినియోగించుకున్న విద్యుత్ వినియోగదారులు





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యల పై శుక్రవారం మిర్యాలగూడ విద్యుత్ కార్యాలయంలో ప్రత్యేక కోర్టు సిజిఎం మెంబర్ ఫైనాన్స్ సి.జి.ఆర్.ఎఫ్ - వన్ ఎస్ రామాంజనాయక్, వెంకట.ఎన్.కె.కె. ఇండిపెండెంట్ మెంబర్ కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసల్ ఫోరం-వన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ విద్యుత్ కోర్టు ఉద్దేశం దీర్ఘకాలిక సమస్యలపై విద్యుత్ వినియోగదారులు వారికి కరెంటు సమస్యలు ఏవైతే ఉన్నాయో ఈ కోర్టు ద్వారా తెలియజేయడం వలన పరిష్కరిస్తున్నామని అదేవిధంగా మీ సమస్యలు ప్రతి సబ్ డివిజన్‌కు ఒక సిఎస్సి కార్యాలయం ఉంటుంది మీరు ఎటువంటి విద్యుత్తు సమస్యలు ఫిర్యాదులు చేయవచ్చని మా ఫోరమ్ కు మెయిల్ ద్వారా కూడా తెలియచేస్తే మేము పరిష్కరిస్తామని తెలియజేస్తూ ఈరోజు రైతులు కరెంటు వినియోగదారులు భారీ ఎత్తున వచ్చి దరఖాస్తులు చేసుకోవడం వలన పరిష్కార మార్గం చూపుతోందని పత్రిక ద్వారా తెలియజేశారు కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాస చారి,ఏ.డి.ఈ లు తిరుపతయ్య, కోడి రెక్క రవికుమార్, అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు,రవీందర్ రెడ్డి, ఏఈలు రవీందర్ రెడ్డి, బాలు, శ్రీనివాస్, అమర్ సింగ్, శరత్ కుమార్, మణిదీప్, మహేష్, నాగరాజ్, హబీబ్,పాండురంగ తోట వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, ఉపేందర్, శ్రీనివాస్, షఫీ. సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి మారం శ్రీనివాస్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ తదితరులు ఉన్నారు.

# రాజ్యాధికార జేఏసీ సాధన కోసం పార్టీల అతీతంగా ఆహ్వానం



చండూర్, మేజర్‌న్యూస్ : ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పిఆర్‌టియు భవన్ లో జరుగు బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసి నల్గొండ జిల్లా ఆవిర్భావ సభకి చండూరు మండల కేంద్రంలో వివిధ కులాల సంఘల నాయకుల్ని, విద్యావంతులనీ, మేధావుల్ని ఆహ్వానించడం జరిగింది. అనంతరం జేఏసి మండల అధ్యక్షులు ఇరిగి శంకర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మేధావులు విద్యావంతులు వివిధ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జేఏసి మండల అధ్యక్షులు ఇరిగి శంకర్ మండల ప్రధాన కార్యదర్శి దామర శ్రీశైలం, మండల నాయకులు సిహెచ్ వెంకటేష్ పాల్గొని ఆహ్వానించడం జరిగింది.

# స్వర్ణగిరిలో స్వామివారి ఆశీస్సులు అందుకున్న మానేపల్లి రామారావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శ్రావణ మాస శోభను సంతరించుకుంది. శ్రావణ మాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి ఉదయం 8.00 గంటలకు నిత్యార్చనలు పూర్తి అయిన తరువాత, నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పట్టు చీరతో దివ్యాభరణాలతో పుష్ప మాలికలతో అలంకరించి అష్టలక్ష్మి మంటపంలో కొలువు దీర్చారు. అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హావనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. సాయంత్రం 7.00 గంటలకు విశేష కుంకుమార్చన నిర్వహించారు. పై కార్యక్రమాలలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ మానేపల్లి రామారావు సతీ సమేతంగా పాల్గొన్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 19,03,882.



## కోదాడ మండల మాజీ ఎంపీపీ

# కవితా రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత

### గ్రామంలోని కొందరు ఆ ఇంటి స్థలం తమదంటూ, కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉందంటూ ఇంట్లోకి చొరబాటు

### మాజీ ఎంపీపీ ఇల్లు ఖాళీ చేసి వెళ్లాలంటూ నిరసన



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలం గుడి బండ గ్రామంలో మాజీ ఎంపీపీ చింత కవితా రెడ్డి ఇంటి వద్ద శుక్రవారం ఉద్రిక్తత నెలకొన్నది. మాజీ ఎంపీపీ తమ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి ఇల్లు కట్టుకున్నారని గ్రామానికి చెందిన కొందరు కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తెచ్చుకున్నట్టు తెలుస్తుంది. దాని ప్రకారం ఇల్లు ఖాళీ చేయాలని స్థలం తమది అని స్టే ఆర్డర్ తెచ్చుకున్న వ్యక్తులు శుక్రవారం ఆ ఇంట్లోకి వెళ్లి బేటాయించారు. ఖాళీ చేసే వరకు తాము ఇక్కడి నుంచి కదలని నిరసనకు దిగారు. కాగా మాజీ ఎంపీపీ తోపాటు ఆమె బంధువులు వారిని అడ్డుకొని తాము ఖాళీ చేసేది లేదని వారిని అడ్డుకోవడంతో ఉద్భృత పరిస్థితి ఏర్పడింది. దీంతో విషయం తెలుసుకున్న గ్రామీణ సిఐ రజిత రెడ్డి, ఎస్ఐ తో పాటు సిబ్బంది అక్కడికి చేరుకొని ఇరువర్గాలను అక్కడి నుంచి పంపిం చారు. ఇరువురికి చెందిన ఆధారాలు చూపించాలి తీసుకొని రావాల్సిందిగా ఆదేశించారు.

# గ్రామ పాలనాధికారి రెండవ స్పెల్ స్క్రీనింగ్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : గ్రామ పాలన అధికారి రెండవ స్పెల్ స్క్రీనింగ్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి రెండవ స్పెల్ స్క్రీనింగ్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. భువనగిరి పట్టణంలోని అనంతారంలోనీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వెనక ఉన్న వెన్నెల కళాశాలలో (భువనరిగిరి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్) ఏర్పాట్లు చేసిన్నట్లు పరీక్ష ఈ నెల 27న(ఆదివారం) నిర్వహించనున్న పరీక్షకు 37 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష వ్రాసే వారు పరీక్ష కేంద్రాలకు గంట ముందే(ఉదయం 9.00గంటలకు) పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# ఇంటింటికి పూల మొక్కలు

## - కమిషనర్ రామలింగం

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం పరిధిలో గల 3, 4, 15, 16వ వార్డుల నందు శుక్రవారం ఇంటింటికి పూల మొక్కలను మున్సిపల్ కమిషనర్ జి.రామలింగం ఆధ్వర్యములో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు అందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా మొక్కలు నాటు కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యి తమ తమ ఇండ్ల వద్ద మొక్కలు నాటీ సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం రోజుకు నాలుగు వార్డుల చొప్పున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు, వార్డు అధికారి, మెప్మా మహిళలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలోని కనకదుర్గ దేవాలయంలో శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఆయన సతీమణి వేముల పుష్ప హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అర్చకులు, డైరెక్టర్లు వారికి ఘన స్వాగతం పలికారు. అర్చకులు వాసుదేవ శర్మ ఎమ్మెల్యే దంపతులను సన్మానించి ఆశీర్వచనం అందించారు. అమ్మవారు శాకంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళా భక్తులు విచ్చేసి అమ్మవారికి వడి బియ్యం పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ శ్రావణం మాసం ఉత్సవాలను ఘనంగా ప్రారంభించడం పట్ల ఆలయ కమిటీ చైర్మన్ మారుగోని ఆంజనేయులు గౌడ్ ఇతర డైరెక్టర్లను అభినందించారు. పాలకవర్గం చురుకుగా ఆలయ కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, పోకల దేవదాసు, నర్రా మోహన్ రెడ్డి, జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, తేరటుపల్లి హనుమంతు, బొబ్బల పాండు రెడ్డి, పందిరి శ్రీనివాసులు, పందిరి రమేష్ బెల్లి సత్తయ్య, సిల్వేరు శేఖర్, కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్, పుల్లెంల కోటయ్య, పంతంగి వెంకన్న, పాటి దివాకర్ రెడ్డి, జిగిని భిక్షం రెడ్డి, గురిజ జంగయ్య, దేశపాక రాజేష్, పాల శివ, కుక్కల మోహన్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, లింగయ్య, జిట్ట సాయిలు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల పట్టణంలోని గాంధి గ్లోబల్ ఫ్యామిలి మండల శాఖ తరుపున



శ్రావణ మాసం మొదలు సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన శుక్రవారం మహిళలచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సుధాకర్ శర్మ అమ్మవారి విగ్రహనికి అభిషేకాలు, అర్చనలు చేశారు. పట్టువస్త్రాలతో పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి మహిళా మనులు కుంకుమార్చన, పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ బొబ్బిల మురళి మాట్లాడుతూ కుంకుమార్చనలో మహిళలు పాల్గోనడం సంతోషదాయకం అన్నారు. మూడవ శుక్రవారం దేవాలయంలో వరలక్ష్మి వ్రత కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అమ్మవారి దయ ప్రతి ఒక్కరి పైఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెన్ రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జిని మంజుల, బి సంధ్య, పి శ్రీలత, ఆలయ ధర్మకర్తలు కె చంద్రశేఖర్, జి వెంకటేష్, వి వెన్నెల రవి, టి నర్సింహ, మహిళా మణులు పాల్గోన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో శ్రావణమాసం సందర్భంగా తొలి శుక్రవారం పూజలు మహిళలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి దేవాలయంలో శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. శివయ్యను ప్రత్యేకంగా అలంకరించారు. మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగ ణంలో ఉన్న సంతోష్ మాత దేవాలయంలో మహిళలు అమ్మవారికి ప్రత్యేక అభిషే కాలు పూజలు చేశారు. వివిధ రకాల పూలతో అలంకరించారు. మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు. పూజారి శ్రీకాంత్ శర్మ, మహిళలు తదితరులు ఉన్నారు.





**కోదాడ :** శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో మహిళలు



పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమలు నిర్వహించారు. కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గల జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో గోవిందమాంబ, సరస్వతీ, శివ పార్వతి అమ్మవార్లకు చీర, సారె ఒడి బియ్యం కార్యక్రమాలను మహిళా భక్తులు కనుల పండువగ నిర్వహించారు. అమ్మవార్లను తీరొక్క పూలతో అందంగా అలంకరించి భక్తులు పల్లకి సేవను అత్యంత వైభవోపేతంగా జరిపారు. అమ్మవార్ల కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు జూకురి అంజయ్య, హనుమంతరావు, సెక్రటరీ తిరుపతయ్య, రామిశెట్టి కృష్ణవేణి, రావూరి భవాని,



విజయ, మాధవి, శిరీష, ఉదయలక్ష్మి, సుభాషిని, శారద, శ్రీదేవి,రంగమ్మ,పద్మా, లక్ష్మి, కృష్ణమూర్తి, బ్యాటరీ చారి, పుల్లారావు, బిఎల్ఎన్ రెడ్డి, మట్టయ్య, ఆలయ అర్చకులు వెంకటకృష్ణ, విశాల్, మిశ్రా, రమేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ పట్టణం విద్యానగర్ సబ్ జైల్ రోడ్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయములో మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించటం జరిగినది.

# ట్రిపుల్‌ఐటి విద్యార్థులకు సన్మానం ప్రోత్సహాకాల అందచేత



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ పాఠశాల నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచి ట్రిపుల్ ఐటీలో స్థానం సంపాదించిన మండలంలోని పెంచికల్‌దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులైన జి.శృతి, ఎస్.గీతికలను శుక్రవారంఅరిబండి ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి ఇరువురికి రూ.5వేల నగదు ప్రోత్సహాకాన్ని గ్రామమాజీ సర్పంచ్, నాయవాది సుంకర క్రాంతికుమార్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెంచికల్‌దిన్నె జిల్లా ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, చదువులో ఉన్నత శిఖరాలకు వెళ్లే విద్యార్థులకు ఎల్లప్పుడూ గ్రామస్తుల సహకారం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీనారాయణ జ్ఞాపికగా ట్రస్ట్ నుండి సహకారం అందచేసినట్లు తెలిపారు. ఉన్నత చదువుల కోసం డబ్బులు లేదనే బాధతో ఎవరూ ఉండవద్దని ఉన్నత శిఖరాలకు వెళ్లే విద్యార్థులకు సంపూర్ణ సహాకారం ఉంటుందని తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం ఎల్.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిరికొండల అనిల్‌కుమార్, జింకల భాస్కర్, రాఘవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః అనేక రకాల వ్యాధులకు కారణమైన దోమల నియంత్రణ, నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని మున్సిపల్ కమిషనర్ గురులింగం అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ గురులింగం ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు పర్యావరణ ఇంజనీర్ బాలాజీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి దోమలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటి పరిసరాలలో దోమలు పెరగకుండా, కుట్టకుండా, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని,పాత టైర్లు, పాతల కూలర్లు, ప్లాస్టిక్ డబ్బాలు,టెంకాయలలో నిరు నిల్వ లేకుండా చేసుకోవాలని ప్రజలకు సూచించారు. నీటిట్యాంకులు,నీళ్ల డ్రమ్ములు ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవాలని, ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడాలని సూచించారు.కార్యక్రమంలో వార్డు అధికారులు సంధ్య, రమేష్, వెంకట్‌రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మణ్, నాగభాస్కర్ పాల్గొన్నారు.

# భూ భారతి రికార్డులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవిన్యూ సదస్సులో భాగంగా మండలంలోని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆన మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులకు నోటీస్‌లు ఇచ్చే ప్రక్రియ ఈ నెల 27వ తేదీలోపు పూర్తి చేయాలని అధికారులను అదేశించడం జరిగింది. అనంతరం మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 54వ రోజు మున్సిపాలిటి పరిధిలోని 2వ వార్డు విద్యానగర్‌లో అడిషనల్ కలెక్టర్ రాంబాబు సందర్శించి తడిపొత చెత్త, వర్మికంపోస్టు తయారీ చేసుకోనే విధానంపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. 6 వార్డులో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, తహసీల్దార్ సైదులు, టిపిఎస్ అంజయ్య, కార్యాలయ అధికారులు, మెప్మా సిబ్బంది, ఆర్‌పిలు, ప్రజాప్రతినిధులు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

# ముందస్తు పూడికతీత పనులు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః వందరోజుల పట్టణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డు దద్దనాల చెరువు వద్ద ఉన్న ఎన్నెస్పీ కెనాల్ ద్వారా వచ్చే పంటల కాల్వను జేసిబీ సహాయంతో పూడికతీత తీయడం జరిగింది. పూడికతీత పనులను మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వరదల వలన కలిగిన ముప్పు తలెత్తకుండా ప్రస్తుతం ఉన్న వర్షాభావ దృష్ట్యా ముందస్తుగా పూడికతీత పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, వార్డు అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ఆత్మకూర్(ఎం), మేజర్‌న్యూస్ ః పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాలు మంజూరైన ఎల్లబోయిన చంద్రకళ, కొలిచెలిమి బిక్షమమ్మ అను లబ్ధిదారులు శ్రావణమాస ప్రారంభము సందర్భంగా ముగ్గుపోసి వేద పండితులచే శంఖుస్థాపన చేయించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పేజ ప్రజల కల సాకారం అయ్యే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో గ్రామానికి 8 నూతన ఇందిరమ్మ గృహాలను మంజూరు అయినట్లు వివరించారు. ఇప్పటికే కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. గృహాలను మంజూరి చేసినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగుల ఆనంద్ యాదవ్, నాగుల సత్యనారాయణ, జక్క మల్లారెడ్డి, మెట్టు అనంతరెడ్డి, కడకంచి కుమార్, కన్నెబోయిన దశరధ, మెట్టు భాస్కర్ రెడ్డి, కావిడె ఐలయ్య, గౌడ మల్లయ్య, తాళ్ళపెల్లి కృష్ణ, మంచోజు బిక్షమాచారి, కోలా ఆదినారాయణ, అంజిరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలకు అనుమతులు లేవు

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం బీబీగూడెం పరిధిలో ఉన్నటువంటి శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలకు సిబిఎస్ఈ తరగతులు నిర్వహించుటకు అనుమతులు లేవని జిల్లా విద్యాశాఖాధికారి కె అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా సిబిఎస్ఈ తరగతులు నడుపుకొనుటకు అనుమతులు లేవని, కేవలం రాష్ట్ర ప్రభుత్వ అనుమతులు మాత్రమే ఉన్నాయని వివరించారు. అట్టి పాఠశాలలో సిబిఎస్ఈ తరగతుల నిర్వహణకు అనుమతులు లేనందున విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

# పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

## - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నిటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మునుగోడు నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్లను లింకు కెనాల్ ద్వారా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని ఆయన కోరారు. అధికారంలోకి వచ్చే ముందు పెండింగ్ ప్రాజెక్టులన్నిటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. శివన్నగూడ రిజర్వాయర్, కిష్టారాంపల్లి ప్రాజెక్టులే కాకుండా ఈ మునుగోడు ప్రాంతంలో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే వరకు ఐక్య పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. రైతులు పండించిన పంటలకు బోనస్ ఇస్తానని హామీ ఇచ్చారని, కేవలం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. ఈ శిక్షణా తరగతుల ప్రిన్సిపాల్‌గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి ఉండగా కర్నాటి మల్లేశం అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, దామెరలక్ష్మి, ఎఫ్ ఎస్ సిఎస్ డైరెక్టర్ అచ్చిన శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, వేముల లింగస్వామి, యాసరాణి శ్రీను, కర్నాటి వెంకటేశం, నీలకంఠం రాములు,వల్లూరి శ్రీశైలం, రామలింగ చారి, కొమ్ము లక్ష్మయ్య, ఈరటి వెంకటయ్య, టేకుమెట్ల కృష్ణ, పడసబోయిన యాదగిరి, బొమ్మరగోని నరసింహం, బండారు కృష్ణయ్య, దుబ్బాక రాములు, రాఘవేంద్ర, వెంకటయ్య, యాదయ్య పాల్గొన్నారు.

# గౌలికార్ జవహర్ లాల్ మృతి పార్టీకి తీరని లోటు

## కాసం వెంకటేశ్వర్లు



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు గౌలికారు జవహర్లాల్ యొక్క అంత్యక్రియలు శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో జరిగాయి. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ యొక్క బలోపేతానికి జవహర్లాల్ చేసిన కృషి ఎంతో గొప్పది వయసు మీద పడుతున్న కూడా ఒకవైపు క్యాన్సర్ తో పోరాడుతూ అనారోగ్యంతో ఉన్నా కూడా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ బలోపేతానికి కృషి చేసినాడు. ఇప్పుడు ఉన్నటువంటి యువతరం నాయకులు ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జవహర్లాల్ యొక్క పార్థిదేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, సీనియర్ నాయకులు రాఘవుల నరేందర్ ,నల్ల వెంకట్రెడ్డి,తాళ్ల భాస్కర్ రెడ్డి, రంగసత్యం, బెలిదే అశోక్, పలువురు భాజపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి

# ముఖ్య కార్యకర్తల సదస్సు విజయవంతం చేయాలి

## - బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : శనివారం హైదరాబాదులో ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి ముఖ్య కార్యకర్తల సదస్సును విజయవంతం చేయాలని బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు విద్యార్థుల ప్రతినిధుల సదస్సు ప్రారంభం అవుతుంది. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ హాజరవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానం విద్యారంగం మీద భవిష్యత్ కార్యాచరణ నిర్వహించడం జరుగుతున్నది. ఈ సదస్సుకు విద్యార్థి నాయకులు హాజరు కావాల్సిందిగా పిలుపునిచ్చినారు.

# పాఠశాలలో గ్రంథాలయ పిరియడ్‌ను నిర్వహించాలి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి ఉన్నత పాఠశాలలో ఆలగడప, ఉట్లపల్లి, యాదగిరిపల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రంథాలయం యొక్క నిర్వహణ ఆవశ్యకతను ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది గ్రంథాలయం ద్వారా పఠన శక్తి పెరుగుతుందని విద్యార్థులు ఇష్టపూర్వకంగా కథల పుస్తకాలు చదువుతారని కావున ప్రతి పాఠశాలలో గ్రంథాలయ పెరియడ్‌ను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. కావున వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరడమైనది కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలునాయక్, ఊట్లపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్యనాయక్, ఆలగడప కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## యుఎస్‌పిసి గుర్రంపోడ్ మండల స్టీరింగ్ కమిటీ

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్‌పిసి ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాలలో మొదటి దశ కార్యక్రమంలో భాగంగా గుర్రంపోడ్ మండల తాసిల్దార్ పి.శ్రీనివాస్‌కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యుటీఫ్ మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్‌పిసి ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటంలో భాగంగా మండల తహసీల్దార్ ద్వారా గౌరవ ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పించామని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హత లేని డీఈఓలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కేజిబివి, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్‌జిఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ మండల యుఎస్‌పిసి స్టీరింగ్ కమిటీ నాయకులు టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు విజయ నిర్మల, ఏ.యాదగిరి, ఎం.సురేష్, సృజన, వెంకటేశ్వర్లు, కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నిరుపేదలందరూ కడుపునిండా అన్నం తినాలనేది లక్ష్యం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రజాపాలనలో భాగంగా నిరుపేదలందరూ కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో నూతన రేషన్ కార్డుల పంపిణీ కీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని, పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పనతో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు ప్రాధాన్యతనిస్తూ ఆర్టీసీలో ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు, 200 యూనిట్ ఉచిత కరెంట్ ,500 రూపాయలకే గ్యాస్ ఇవ్వడమే కాకుండా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం నింపడం కొరకు రైతు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఇది నిరంతర ప్రక్రియ అని, రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. గత నెల ప్రభుత్వం ముందస్తుగా 3 నెలల బియ్యంను ఒకేసారి పంపిణీ చేసిందన్నారు. సుమారుగా కిలోకు 49 రూపాయలు విలువగల సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ బాలాజీ నాయక్, తహసీల్దార్ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పూరి గుడిసెలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గుర్రంపోడ్ మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు సుమారు రెండు వారాల నుండి బిఆర్ఎస్ పార్టీ పక్షాన గ్రామాలలో నిరుపేదల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. చామలేడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పేద ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్. గుర్రంపోడ్ మండలంలో అర్హులైన నిరుపేదలకు 150 మందికి రాని ఇందిరమ్మ ఇండ్లు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినం ప్రజలంతా సంతోషంగా ఉన్నారు అని గప్పాలు కొట్టుకుంటున్నారో అది కాంగ్రెస్ నాయకుల అవివేకం. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లులు రాలేదు. ప్రతి గ్రామంలో మొదట అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి. బిఆర్ఎస్ పార్టీ పక్షాన అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కి, స్థానిక ఎమ్మెల్యేకి రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఓపెన్‌గా ఉత్తరం రాస్తాం. బిఆర్ఎస్ ప్రభుత్వం నాట్లకు- నాట్లకు మధ్య రైతుబంధు స్తే. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు-ఓట్లకు మధ్య రైతుబంధు వేస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు గతంలో మేము అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడానికి భయపడేవారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిజాయితీగా ఎవ్వరికి ఇబ్బంది కలుగకుండా పార్టీలకు అథితంగా నేరుగా ప్రజలకు అందించిన నాయకుడు కేసీఆర్. గుడిసెలో ఉన్న పేద ప్రజలకు కాంగ్రెస్ నాయకులు న్యాయం చేస్తామని అనుకున్నాం కానీ కాంగ్రెస్ నాయకులకు పేద ప్రజల పై సోయి లేదు. గతంలో తెలంగాణ రాకముందు నీళ్ల కోసం బిందెలు ఎత్తుకొని కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు అందిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటింటికి మంచి నీరు అందించలేని దుస్థితిలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లేదు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి రావు, మాజీ కార్యదర్శి చంద్రశేఖర రావు, సిరాజ్, వెంకటయ్య, గణేష్, కామాల రాములు, వెంకటేశం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, గోపాల్ రెడ్డి, శ్రీను, మారేపాక వెంకటయ్య, నగేష్, గిరి, రవీందర్ రెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# కోర్టుల్లో సిబ్బంది కొరత తీరుస్తాం

## – సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః స్థానిక కోర్టుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నట్లు గుర్తించానని నూతన సిబ్బందిని కేటాయించి ఆ సమస్యను త్వరలోనే తీరుస్తానని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసాగి ఆమె శుక్రవారం హుజూర్‌నగ ర్‌కు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనస్వాగం పలికి అనంతరం నిర్వహించిన పరిచయ కార్యక్రమ సభలో ఆమె మాట్లాడారు. న్యాయస్థానాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. సింగిల్ కోర్టుగా ఉన్న హుజూర్‌నగర్‌ను ఆరు కోర్టుల హుజూర్‌నగర్‌గా మార్చిన ఘనత బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డికే దక్కిందన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు తమతమ వృత్తులలో పనిచేసి మానసికంగా అలసిపోతుంటారని అందువలన మానసిక, శారీరక ఉల్లాసానికి న్యాయస్థానాల ప్రాంగణంలో ఇండోర్ ఆటలు ఆడటానికి క్రీడాస్థలిని ఏర్పాటు చేసుకోవాలని ఆమె న్యాయవాదులకు సూచించారు. న్యాయమూర్తిగా తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ప్రాంతాలతో పని చేశానని తనకు తన వృత్తి సంతృప్తిని కలిగించిందన్నారు. న్యాయవాదులు ఆమెను గజమాల, శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె కోర్టును పరిశీలించారు. రామస్వామిగట్ట వద్ద న్యాయస్థానాలకు నూతనంగా కేటాయించిన స్థలాన్ని ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణచౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అయేషానరీనా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు శ్రీనివాసరుఆవు, యాదగిరి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, రవికుమార్, అడిషనల్ పిపి కోటిరెడ్డి,ఏజీపీలు రేణుకాదేవి, సురేష్‌కుమార్,పోలీస్,న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాధికార సాధన ఆవిర్భావ సభను జయప్రదం చేయండి




నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ జేఏసీతోనే తెలంగాణ అణగారిన వర్గాలకు అధికారాన్ని సాధిస్తామని జేఏసీ రాష్ట్ర నాయకుడు బరిగల దుర్గప్రసాద్ మహారాజ్ అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావ సదస్సు 27న జిల్లా కేంద్రంలోని పిఆర్‌టియు భవన్‌లో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ ఆవిర్భావ సదస్సుకు విశారదన్ మహారాజ్, ముఖ్య వక్తగా రిటైర్డ్ కలెక్టర్ టి.చిరంజీవులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ కేంద్రంగా ఏప్రిల్ 14న మాభూమి రథయాత్ర పేరుతో తెలంగాణలో భూమి, రాజ్యం, సంపదపై జరుగుతున్న దోపిడిని జమీందారీ వ్యవస్థని, భూస్వామ్య వ్యవస్థని 10 శాతం లేని అగ్రకులాల పరిపాలన అవినీతిని మా భూమి" రథయాత్ర ద్వారా విశారదన్ మహారాజ్ బయట పెట్టనున్నారని తెలిపారు. 75 ఏళ్ల స్వాతంత్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు 90 శాతం ఉండగా మూడున్నర కోట్ల మంది అన్నగారిన వర్గాలకు రాజ్యాధికారం అందనంత దూరంగా ఉందన్నారు. తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీ రైట్, రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాధికార చైతన్యాన్ని తీసుకురానున్నట్టుగా చెప్పారు. ఈ సదస్సుకు పెద్ద ఎత్తున బీసీ, ఎస్సీ, ఎస్టీలు అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర నాయకులు బోగోజు మహేశ్వరచారి, కళ్యాణ్ గౌడ్, రాచమల్ల కృష్ణ యాదవ్, తలారి రాంబాబు, శంకర్, వినోద్, లింగాయన్, జగన్, రవి, వంశి, సైదులు, సైదన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తాం

## ఎమ్మెల్యే మందుల సామెల్



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శుక్రవారం అడ్డగూడూర్ ఎంఆర్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డితో కలిసి హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ గత పాలకులు పది సంవత్సరాల కాలంలో ఏ ఒకరికి రేషన్ కార్డు అందజేయలేదని అన్నారు. దేశంలోనే సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత పాలకులు ఇసుకను తరలించి సొమ్ము చేసుకున్నారే తప్ప అభివృద్ధి చేసిందేమి లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గానికి 1400 కోట్లతో అభివృద్ధి చేశానన్నారు. అడ్డగూడూరు మండలంలోని తహసీల్దార్, ఎంపిడిఓ, పోలీస్ స్టేషన్ నూతన భవనాలకు నిధులు మంజూరు అయ్యాయని తర్వగితగతిన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత తనదన్నారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా కోటమర్తి రోడ్డుకు మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడిఓ శంకరయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ చైర్మెన్ విమల, వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ కొప్పుల నిరజన్‌రెడ్డి, అడ్డగూడూరు మండల మహిళ అధ్యక్షురాలు బొమ్మగాని కవిత లక్ష్మయ్య, పాశం సత్యనారాయణ, బాలెంల విద్యాసాగర్, ఇటికాల చిరంజీవి, వల్లంభట్ల రవిందర్, బాలెంల సైదులు, గూడెపు పాండు, కేసారపు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలోని రైతులకే ఎరువులు అమ్మాలి

## ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






డిండి, మేజర్‌న్యూస్ ; రైతులకు ఎరువుల కొరత లేకుండా ఏరువుల దుకాణదారులు జిల్లాకు సంబదించిన రైతులకు మాత్రమే ఎరువులు అమ్మాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దుకాణదారులను ఆదేశించారు. ఆమె శుక్రవారం డిండి మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్‌ను , ఎరువుల రిజిస్టార్ , ఈ పాస్ మిషన్ ను పరిశీలించారు. డిండి ప్రాంతంలో వరి నాట్లు ఎప్పుడు మొదలవుతాయని , ఇప్పటి వరకు ఎంత మెర ఎరువులు అమ్మారని , ప్రత్యేకంగా శుక్రవారం రోజు అమ్మిన అమ్మకాలను పరిశీలించారు. శాప్‌లో వున్న స్టాక్ వివరాలను స్టాక్‌ను పరిశీలించారు. ఈ పాస్ మిషన్ ద్వార వచ్చిన రసీదులను, ఎరువుల వివరాలను,పరిశీలించారు. వరినాట్ల సమయం అయినందున రైతులకు ఎక్కువ ఎరువులు అవసరమవుతాయని వ్యవసాయ సాగు ముమ్మరం కానుందని అందు వల్ల జిల్లా ప్రాంత రైతులకు మాత్రమే ఎరువులు అమ్మాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్‌డిఓ రమణా రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎమ్‌పిడిఓ వెంకట్, మండల వ్యవసాయాధికారి రెహన, తదితరులున్నారు.

# స్ట్రాంగ్‌రూమ్‌ల్లో ఉన్న లాకర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి

## – సిఐ చరమందరాజు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్ న్యూస్ ః బ్యాంకుల నందు ఉన్న స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న లాకర్లను ఎప్పటి కప్పుడు తనిఖీ చేసుకోవాలని సిఐ చరమందరాజు బ్యాంక్ మేనేజర్లకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని బ్యాంకులు, బంగారు దుకాణాలను ఆయన సందర్శించి బ్యాంకు మేనేజర్లకు,బంగారుషాపు యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు, బంగారు దుకాణాలలో అలారం వచ్చే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని, సిసి కెమెరాలు లోపల పూర్తిగా, బయట వైపు రోడ్డుకూడా కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి బ్యాంకు, గోల్డ్ షాపుల వారు గ్రిల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి బంగారం కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,వారి యొక్క వివరాలు తెలుసు కోవాలని,ఒక వేళ అనుమానస్పదంగా అనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని బ్యాంకుల మేనేజర్లకు,గోల్డ్ షాపుల యజమానులకు సూచనలు చేశారు.